బ్రాహ్మణ వెల్లెంల పాఠశాలలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వేదికపై ఎమ్మెల్యే వీరేశం, కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనాదీప్తి, డీఈఓ భిక్షపతి

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- బడిబాట కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నార్కట్‌పల్లి, జూన్ 14 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని రాష్ట్ర ఆర్ అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలందరికీ విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతు ఇంట్లో పుట్టిన తాను ఏడో తరగతి వరకు ఈ పాఠశాలలోనే విద్యను అభ్యసించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలకు ఎదుగవచ్చునని చెప్పారు. వచ్చే మూడు నాలుగు నెలల్లో బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టును పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రారంభిస్తామని తెలిపారు. నార్కట్‌పల్లి డిపోను పునరుద్ధరించడం కోసం 20 బస్సులు తెప్పిస్తామన్నారు. త్వరలో ప్రభుత్వం 13వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును సందర్శించారు. రూ. 40 వేల కోట్లతో మూసీ ప్రక్షాళనకు కంకణం కట్టుకున్నామని, ఆరు నెలల్లో మూసీ సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేసి రానున్న మూడున్నర సంవత్సరాల్లో మూసీని స్వచ్ఛమైన నదిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనా దీప్తి, డీఈఓ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలి

- టీజేయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 14 : జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ షానూర్‌బాబా కోరారు. యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ హనుమంతు కె.జెండగేను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టికొప్పుల శ్రీనివాస్, జర్నలిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- బీబీనగర్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్

బీబీనగర్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్

బీబీనగర్, జూన్ 14 : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అకారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. గ్రామాల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికారులు వార్షిక నివేదికలు చదివి వినిపించారు.

వర్షాకాలం వచ్చినందున గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించాలి

- ధర్మ సమాజ్ పార్టీ మండల ఇన్‌చార్జి శ్రీకాంత్

తాసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ఇన్‌చార్జి వెలువర్తి శ్రీకాంత్ మహరాజ్ కోరారు. శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలు సూచనలు చేసి తాసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన పోరాట యోధుల స్ఫూర్తిని ప్రతిబింబించేలా మహనీయుల చిత్రాలను చిహ్నంలో పొందుపర్చాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి మండల నాయకులు జమ్ముల శ్రీకాంత్, రాంబాబు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును అడ్డుకోవాలి

- బీజేపీ పట్టణాధ్యక్షుడు బలరాం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటు ముందు ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులు

భువనగిరి అర్బన్, జూన్ 14 : అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును ఎమ్మెల్యే వెంటనే అడ్డుకోవాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు రత్నపురం బలరాం డిమాండ్ చేశారు. బీజేవైఎం భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం ఇచ్చేందుకు ఎవరూ లేకపోవడంతో గోడకు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి పట్టణంలోని స్కూల్‌ని పట్టణంలో ఉంచకుండా మోటకొండూర్ మండలం చందేపల్లికి తరలించడంతో విద్యార్థులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి స్కూల్ ఇక్కడే ఉండేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, నాయకులు మణికంఠ, నరసింహారావు, క్రాంతి, మల్లికార్జున్, నరేశ్, శ్రీశైలం, ఉషాకిరణ్, సంతోష్, జహంగీర్, మల్లేశ్ పాల్గొన్నారు.

హెచ్‌ఎం మహదేవరెడ్డికి సన్మానం

ఆత్మకూరు(ఎం), జూన్14 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొత్త మహదేవరెడ్డిని బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం సతీశ్‌గౌడ్, నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎండీ హైమద్, రాజు, మహేందర్ రెడ్డి, విశాల్, వినయ్, సాయికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

దశల వారీగా సమస్యల పరిష్కారం

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అయిలయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

ఆలేరు రూరల్, జూన్ 14 : ఆలేరు మున్సిపల్ పరిధిలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌లో జరిగిన సాధారణ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ.. పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి డంపింగ్‌యార్డును వినియోగంలోకి తేవాలని సూచించారు. పట్టణ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగకుండా చూడాలని ఆదేశించారు. నూతన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి చేయాలన్నారు. ప్రభుత్వ భూములు, స్థలాలను కబ్జా చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 18, 20 తేదీల్లో మున్సిపాలిటీ పరిధిలోని వార్డులను సందర్శించి స్వయంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కమిషనర్ లక్ష్మి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి ప్రభుత్వ విప్ పూజలు..

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో గల వెంకటేశ్వర స్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. ముందుగా ఎదుర్కోలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హాజరై పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, ఎంపీటీసీ బుడిగె రేణుకాపెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నెమిలె మహేందర్‌గౌడ్, నాయకులు రమేశ్, భాస్కర్, గణేశ్ పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

మోటకొండూర్ : అమ్మనబోలు అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ కృష్ణవేణి

మోటకొండూర్, జూన్ 14 : : మూడేండ్ల చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి సూచించారు. శుక్రవారం మండలంలోని అమ్మనబోలు అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు సిద్ధమ్మ, భాగ్యలక్ష్మి, వసంత, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండల నోడల్ అధికారి రోజారాణి అక్షరాభ్యాసాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మైలారం ఈదమ్మ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఏశబోయిన నవనీత, ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పూర్, పట్టణంలోని అంగన్‌వాడీ(మొదటి) కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ జంగమ్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని దండుమల్కాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. అనంతరం పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాస్‌రావు, నోడల్ ఆఫీసర్ నర్సింగ్‌రావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కాంప్లెక్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఆండాలు అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని రాయగిరి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొని చిన్నారులతో అక్షరాలు దిద్దించి మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటుగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బొజ్జ నవీన్‌కుమార్ విద్యార్థులకు పలకలు, బలపాలు అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : జలాల్పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ

జాల గ్రామ పాల సొసైటీ చైర్మన్‌గా రాంరెడ్డి

గొల్లపల్లి రాంరెడ్డి

రాజాపేట, జూన్ 14 : మండలంలోని జాల గ్రామ పాల సొసైటీ చైర్మన్‌గా గొల్లపల్లి రాంరెడ్డిని శుక్రవారం 11వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా కొండ ప్రభాకర్‌రెడ్డి, కొల్లూరి కరణాకర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కొన్యాల మల్లారెడ్డి తెలిపారు. వారిని గ్రామ మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతీ ప్రవీణ్, బీఆర్‌ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు.

గోవధను నిషేధించాలని వినతి

రాజాపేట, జూన్ 14 : బక్రీద్ సందర్భంగా గ్రామాల్లో గోవధను నిషేధించేలా చర్యలు తీసుకోవాలని వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భోగ జ్ఞానేందర్, బూర్గు సంతోష్‌రెడ్డి, మార్క శ్రవణ్‌కుమార్, కోయ అమర్, శ్రీధర్, మాధవ్, వెంకటేశ్, కృష్ణ, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

19న రాజాపేట మండల ప్రజా పరిషత్ సమావేశం

రాజాపేట, జూన్14 : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 19న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నాగమనెమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎన్‌ఎంఎం స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

రాజాపేట, జూన్ 14 : మండలంలోని వివిధ జడ్పీ పాఠశాలల విద్యార్థులు శుక్రవారం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో మండలంలోని పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన మోత్కుపల్లి శ్రావిక, సుండు వైష్ణవి, రాసమల్ల మహావీర్‌చంద్ర, రాసమల్ల అజయ్‌కుమార్, దూదివెంకటాపురానికి చెందిన గొల్లెన తేజస్విని, రాజాపేటకు చెందిన కొన్నె రషిత, రఘునాథపురానికి చెందిన వికాస్, బేగంపేటకు చెందిన శరత్, నర్సింగ్, భవాని ఉన్నారు.

బీబీనగర్ : గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బండిరాల తేజశ్రీ, బింగి సహస్ర, పూర్ణకంటి మనోజ్ఞ ఎన్‌ఎంఎం స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉప్పలయ్యకు రెడ్‌క్రాస్ గవర్నర్ అవార్డు

అవార్డు స్వీకరిస్తున్న ఉప్పలయ్య

ఆత్మకూరు(ఎం), జూన్ 14 : రక్తదాతల దినోత్సవం సందర్భం పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తొర్ర ఉప్పలయ్య శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గత పదేండ్లుగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదానంలో పాల్గొని 33సార్లు రక్తదానం చేసినందుకు అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఆయనకు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

మోత్కూర్ : ప్రోత్సాహక అవార్డు స్వీకరిస్తున్న రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్ఎన్ చారి

మోత్కూరు, జూన్ 14 : రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోత్కూరు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మండల శాఖ అధ్యక్షుడు. సత్యనాథ్, ఉపాధ్యక్షుడు ముప్పు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేశ్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అమరావతి పాల్గొన్నారు.

మోత్కూరు రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అవార్డులు

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ ఎస్ఎన్ చారి, ప్రజా భారతి పూర్వ కార్యదర్శి ఉప్పలయ్య రాష్ట్ర స్థాయి అవార్డులు పొందారు. రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వీరికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ మిశ్రా, రాష్ట్ర వైస్ చైర్మన్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న మూసీ

హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలతో మూసీ జోరుగా ప్రవహిస్తున్నది. ఈ వరదలో చెత్తాచెదారంతోపాటు గుర్రపుడెక్క కొట్టుకు వచ్చి మండలంలోని జూలూరు–రుద్రవెల్లి శివారులోని లోలెవెల్ వంతెన వద్ద చేరి డంపింగ్ యార్డ్‌ను తలపిస్తుంది. దీంతో వంతెన పైనుంచి వెళ్లేవారికి దుర్వాసన వస్తుంది. సంబంధిత అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించి మూసీ సజావుగా ప్రవహించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

–భూదాన్‌పోచంపల్లి, జూన్ 14

ఎన్నికల హామీలను నెరవేరుస్తాం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్‌లో డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, జూన్ 14 : అసెంబ్లీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్‌లోని పలు వార్డుల్లో పర్యటించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువు కట్టను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు వార్డుల్లో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో నాలాలపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తొలగించి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ.5 లక్షలు, స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం త్వరలోనే ఇస్తామన్నారు. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట, జూన్14 : ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బోగారంలో బొడ్రాయి, రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగలు ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అనంతరం సిరిపురం బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి తల్లి దశదిన కర్మలో పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సూరారం ఎంపీటీసీ దోమల సతీశ్‌ను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీలు వేమవరపు సుధీర్‌బాబు, గొరిగె నర్సింహ, నాయకులు అంతటి రమేశ్, కంభంపాటి శ్రీనివాస్, కన్నెబోయిన బలరాం, బద్దుల రమేశ్, కూనూరు ముత్తయ్య, పోతరాజు సాయికుమార్, గర్దాసు విక్రం, కూనూరు శ్రీనివాస్, బొడ్డుపల్లి రాజు, ఆవుల శ్రీధర్, వనం నర్సింహ, అనంతచారి ఉన్నారు.

5నామినేషన్ల తిరస్కరణ

నామినేషన్లను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి శ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 14 : పట్టణ కేంద్రంలోని పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్ల పరిశీలనలో ఐదు నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ తెలిపారు. జనరల్ కేటగిరీలో అమృతం అశోక్, పెరికేటి నరసింహాచారి, విడం చక్రపాణి, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలో కుక్క రాజు, చెరుకు లక్ష్మయ్య నామినేషన్లను తిరస్కరణకు గురైనట్లు చెప్పారు. కాగా, జనరల్ 33 మంది, మహిళలు ఆరుగురు, ఎస్సీ ఎస్టీ కేటగిరీలో నలుగురు అభ్యర్థులు కలిపి మొత్తం 43 మంది పోటీలో ఉన్నారు. కాగా, నేడు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం సాయంత్రం 5 గంటల తర్వాత గుర్తుల కేటాయించనున్నారు. 21న ఎన్నికల అనంతరం ఫలితాలు ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి

రామన్నపేట కెనరా బ్యాంక్ ముందు ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

రామన్నపేట, జూన్14 : ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి శుక్రవారం వివిధ బ్యాంకుల ముందు ధర్నాలు నిర్వహించి అనంతరం బ్యాంక్ మేనేజర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు నూతన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వానకాలం సీజన్ ప్రారంభమైనందున ఎరువులు, విత్తనాలు, కూలీల డబ్బుల కోసం రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. సన్న వడ్లకే బోనస్ ప్రకటించడం సరికాదని, అన్నిరకాల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండలాధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, కందుల హన్మంతు, గాదె నరేందర్, బావండ్లపల్లి బాలరాజు, నీల అయిలయ్య, అంబటి సురేందర్‌రెడ్డి, పిట్టల శ్రీను, శ్రవణ్, కంకల శేఖర్, సైదులు, నర్సింహ, రమేశ్ పాల్గొన్నారు.

కొత్త పంట రుణాలు ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్

ఆలేరు రూరల్, జూన్14 : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త పంట రుణాలు పెంచి ఇవ్వాలని రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్‌బీఐ మేనేజర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతుభరోసా హామీ ఇప్పటికీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఇరవై లక్షల ఎకరాల్లో పంట సాగు చేయాల్సి ఉండగా, ఆ దిశగా వ్యవసాయ శాఖ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇక్బాల్, దూపటి వెంకటేశ్, గణగాని మల్లేశ్, బాలరాజు, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మోత్కూరు, జూన్ 14 : మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పాత బస్టాండ్ సమీపంలో విద్యుత్ స్తంభాల తొలగింపు, కొత్త స్తంభాలు నాటే పనుల్లో భాగంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

ఉప్పలమ్మ గుడి ధ్వంసం

భువనగిరి అర్బన్, జూన్ 14 : గుర్తుతెలియని వ్యక్తులు ఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేసిన సంఘటన పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. మీనానగర్‌లో భారత్ టాకీస్ ఎదురుగా ఉన్న గుడిని గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు కాలనీవాసులు గుర్తించారు. దుండగులను గుర్తించి శిక్షించాలని వీహెచ్‌పీ నాయకుడు మల్లికార్జునచారి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సాల్వేరు వేణు, మాయ దశరథ, రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం, సుర్వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గౌసకొండ చెరువును పరిరక్షించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 14 : మండలంలోని గౌస్‌కొండ చెరువును కొంతమంది రైతులు పూడుస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మత్స్య సహకార సంఘం నాయకులు శుక్రవారం తాసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామ చెరువు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉందని, కొద్ది రోజుల క్రితం చెరువు పూడిక తీయడానికి నీటిని వదలడం వల్ల చెరువు సమీపంలోని 12 మంది రైతులు మట్టి తెచ్చి సుమారు 5 ఎకరాల మేర పూడ్చివేశారని ఆరోపించారు. మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు ప్రశ్నించగా మీ దిక్కున చోట చెప్పుకోండని రైతులు వాదిస్తున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం అధ్యక్షుడు డొప్ప శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు చెక్క రమేశ్, ప్రధాన కార్యదర్శి కానుగు పోచయ్య, ప్రతినిధులు రాజు, వెంకటయ్య, వెంకటేశ్, ప్రవీణ్, స్వరూప, లక్ష్మమ్మ ఉన్నారు.